క్లుప్తంగా

కేటీఆర్ సభకు తరలిరండి



కోటగిరి(రుద్రూర్): బాన్సువాడలో ఈనెల 4న నిర్వహించనున్న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సభకు ప్రజలు తరలిరావాలని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కోటగిరిలో సోమవారం ఆయన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోటగిరి, పోతంగల్ మండలాల నుంచి పదివేల మంది సమీకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నాయకులు ఎజాజ్‌ఖాన్, శ్రీనివాస్ రావ్, లక్ష్మణ్, కిశోర్ బాబు, సీరాజ్, హబీద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బోధన్: బోధన్ సార్వజనిక్ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని శ్రీ చక్రేశ్వ రాలయం ప్రాంగణంలో సోమవారం పట్టణ ప్రముఖులు ఉత్సవ కమిటీ ఎన్నిక కోసం సమావేశం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా పూజారి లింగం, ప్రధాన కార్యదర్శిగా పవన్‌కుమార్, కోశాధికారిగా నంద్యాల శ్యాం ఎన్నికయ్యారని ఆలయ కమిటీ చైర్మన్ బీర్యూర్ బుజ్జి తెలిపారు. గుమ్ముల అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీకాంత్‌గౌడ్, పిట్ల సత్యం ,కో–ఆప్షన్ సభ్యుడు రుద్ర సత్యనారాయణ, సూర్యప్రకాష్, శంకర్‌రెడ్డి, సాయరెడ్డి పాల్గొన్నారు.

అవినీతిపరులను ఓడించాలి



ఎడపల్లి(బోధన్): రాబోయే ఎన్నికల్లో భూకబ్జాదారులను, అవినీతిపరులను, దోపిడీదారులను ఓడించాలని మాజీ మంత్రి, పీసీసీ కోశాధికారి సుదర్శన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎడపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదల పక్షాల నిలిచి పోరాడే వ్యక్తులను ఎన్నికల్లో గెలిపించాలన్నారు. మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి తనవంతుగా రూ.50వేలు ప్రకటించారు. ఆశ వర్కర్ల సమ్మెకు మద్దతు ప్రకటించారు. నాయకులు పులి శ్రీనివాసరావు, లింగం, బిల్లా రామ్మోహన్, హనుమంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కాజా, రాజ్‌కుమార్, సాయిరెడ్డి ఉన్నారు.

ఊరూరా గ్రామ సభలు

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో సోమవారం గాంధీజీ జయంతి సందర్భంగా సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తీర్మానం చేశారు. ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

7న ఎడపల్లిలో మెగా జాబ్‌మేళా



బోధన్: ఎడపల్లిలోని సరయూ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 7న తన ఎంపీఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు నిజామాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన, ఎంపీ అర్వింద్ చేతుల మీదుగా కార్యక్రమ కరపత్రాలు, వాల్‌పోస్టర్లను, పార్టీ ఎన్నికల ఆడియో క్యాసెట్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. బోధన్ నియోజకవర్గ స్థాయిలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే సంకల్పంతో మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేశామన్నారు. మేళాకు 80కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారని, 2వేల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని వెల్లడించారు. ఎంబీఏ, ఎంసీఏ, ఎంఫార్మసీ, బీఫార్మ, వివిధ డిప్లొమా కోర్సులు, ఐటీఐ, ఇంటర్మీడియేట్, పదోతరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువత అర్హులని తెలిపారు. అనంతరం ఆయన ఎంపీని సన్మానించారు. నాయకులు వడ్డి మోహన్‌రెడ్డి, సుధాకర్‌చారి, బాలరాజ్, ప్రవీణ్, ఇంద్రకరణ్, మనోహర్, సరిన్, గోపీక్రిష్ణ పాల్గొన్నారు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు జరిమానా

బోధన్ టౌన్(బోధన్): గాంధీ జయంతి సందర్భంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చికెన్ పదార్థాలు విక్రయిస్తున్న దుకాణాదారులకు మున్సిపల్ అధికారులు సోమవారం జరిమానా విధించారు. చికెన్ పదార్థాలు విక్రయిస్తున్న 5 దుకాణాలకు రూ.3 వేల జరిమానా విధించినట్లు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శంకర్ తెలిపారు.

జాతిపితకు ఘన నివాళి


వేల్పూర్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి


వర్నిలో నివాళులు అర్పిస్తున్న స్పీకర్ పోచారం


డొంకేశ్వర్ మండలం తొండాకూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్ : ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సోమవారం స్వాతంత్ర్య సమర యోధుడు, భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం ఆయన అహింసా మార్గంలో చేసిన పోరాటాన్ని వక్తలు గుర్తు చేశారు. భారత దేశానికి గాంధీ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

గాంధీజీ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి
– పోచారం శ్రీనివాస్‌రెడ్డి, స్పీకర్

మహాత్మా గాంధీ బాటలో ప్రతి ఒక్కరు నడవాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. వర్నిలో ఆయన గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీజీ సేవలను కొనియాడారు.

గాంధేయ మార్గంలోనే తెలంగాణ ఏర్పాటు
–మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

గాంధేయ మార్గంలోనే సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. వేల్పూర్‌లోని గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజల స్వేచ్ఛా వాయువుల కోసం ఆయన చేసిన అలుపెరుగని పోరాటం ఎందరికో స్ఫూర్తినిచ్చిందన్నారు.


ఆర్మూర్‌లో.. (లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో)


రుద్రూర్ ఎంపీడీవో కార్యాలయంలో..


ఆలూర్‌లో ప్రజా ప్రతినిధులు, నాయకులు


నందిపేట జీపీలో.. సిబ్బంది


బోధన్ పట్టణంలో..


బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆఫీసులో..


మోర్తాడ్‌లో..


మాణిక్‌బండార్‌లో..


ఆర్మూర్‌లో..


రెంజల్ మండల కేంద్రంలో..


మెండోరా మండల పరిషత్ కార్యాలయంలో..


కమ్మర్‌పల్లిలో..

అభివృద్ధి చేసిన వారిని ఆదరించండి



వేంపల్లిలో ప్రశాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు.. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం

బాల్కొండ/కమ్మర్‌పల్లి: అభివృద్ధి చేసిన వారికే ఓటు వేసి, ఆదరించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రజలకు సూచించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలను ఇస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని కోరారు. ముప్కాల్ మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాల్ గ్రామాల్లో సోమవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కమ్మర్‌పల్లి మండలం శ్రీరాజరాజేశ్వరీ నగర్‌లో కమ్మర్‌పల్లి, తడపాకల్ రోడ్‌లో చేపట్టే బ్రిడ్జి వెడల్పు పనులకు మంత్రి ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రికి స్థానిక ప్రజలు మంగళహారతులు, గజమాలతో ఘనంగా స్వాగతం పల్లికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సీఎం శ్రీరామ రక్ష అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ, వైస్ ఎంపీపీ ఆకుల చిన్నరాజన్న, రాష్ట్ర రైతు నాయకుడు కోటాపాటి నరసింహ నాయకులు, సర్పంచ్‌లు బద్దం పద్మ, అమరగోని రోజా, సొసైటీ చైర్మన్ రేగుంట దేవేంధర్, బీఆర్ఎస్ నాయకులు ముస్కు భూమేశ్వర్, సదాశివాగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

భూమి పూజను జయప్రదం చేయండి

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ భీమన్న గుడి వద్ద ఈ నెల 4న ఆదివాసి నాయకపోడు సంఘ భవన భూమిపూజ కార్యక్రమాన్ని నాయకపోడు సంఘ సభ్యులు విజయవంతం చేయాలని ఆదివాసి నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్ పిలుపునిచ్చారు. పెర్కిట్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు.

మోదీ సభకు తరలిరావాలి

నందిపేట్(ఆర్మూర్): నిజామాబాద్‌లో మంగళవారం నిర్వహించనున్న పీఎం మోదీ సభకు తరలిరావాలని కోరుతూ సోమవారం బీజేపీ నాయకులు నందిపేట మండల రైతులను ఆహ్వానించారు. నాయకులు భూతం సాయరెడ్డి, జీవీ నర్సింహారెడ్డి, చిన్నారెడ్డి, బోజన్న, సాయికుమార్ పాల్గొన్నారు.

వైద్య చికిత్సకు చేయూత

రెంజల్(బోధన్): సాటాపూర్ ఉప సర్పంచ్ కూతురు అనారోగ్యానికి గురవ్వడంతో సోమవారం ఆమె వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే షకీల్ రూ. 50వేలు ప్రకటించగా, సర్పంచ్ ఎఖార్‌పాష చెక్కును బాధిత కుటుంబానికి అందించారు.

గొల్ల పద్మ సంతాపసభ

రెంజల్(బోధన్): బీడీ కార్మిక నాయకురాలి గొల్ల పద్మ సంతాప సభను సోమవారం బోర్గాంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పద్మ చేసిన పోరాలను కొనియాడారు.

'డబుల్' ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

వర్ని: మండలంలోని చింతకుంట, తిమ్మాపూర్ గ్రామాల్లో సోమవారం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పిట్ల శ్రీరాములు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. నాయకులు హనుమంతురెడ్డి, సాయగౌడ్, తిమ్మాపూర్ సర్పంచ్ భూమయ్య, ఉపసర్పంచ్ స్వామి, లింగన్న, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో శ్రమదానం



వర్ని: చందూర్ మండలంలోని లక్ష్మాపూర్‌లో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా శ్రమదానం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ అశ్విని, సాయిలు పాల్గొన్నారు.

స్పీకర్‌కు మద్దతుగా తీర్మానాలు

వర్ని: రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి మద్దతును ప్రకటిస్తూ సత్యనారాయణపురంలోని పలు కులసంఘాల వారు ఏకగ్రీవ తీర్మానం చేశారు. వారు తీర్మాన ప్రతులను స్పీకర్‌కు అందజేశారు.

బీఆర్ఎస్‌కే మద్దతు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామానికి చెందిన మాదిగ సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇస్సాపల్లిలో సోమవారం 60 మాదిగ కుటుంబాల సభ్యులు బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు. ఆలూర్ సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్, మాదిగ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

బాల్కొండ: మండల కేంద్రంలో సోమవారం దోమల నివారణ కోసం జీపీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. వర్షపునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేశారు. మురికి కాలువల వెంబడి బ్లీచింగ్ పౌడర్ చల్లారు.

సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ.

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో ఎస్సీ మాల సంఘ భవన నిర్మాణానికి సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి భూమి పూజ న్విహించారు. నాయకులు దాసరి వెంకటేశ్, నాగాభూషణం, విద్యాసాగర్, శరత్ పాల్గొన్నారు.

బీసీ, దళితబంధు ఇవ్వనందుకు రాజీనామా

మోర్తాడ్: తమ గ్రామంలో ఎవరికీ బీసీ, దళితబంధు పథకాలను మంజూరు చేయనందుకు నిరసనగా తన వార్డు స్థానానికి రాజీనామా చేస్తున్నట్లు గుమ్మిర్యాల్ 8వ వార్డు సభ్యురాలు రత్న వెల్లడించారు. అనంతరం తన వార్డు సభ్యత్వంకు రాజీనామా చేస్తూ కార్యదర్శికి లేఖ అందించారు.

చర్యలు తీసుకోవాలి

బాల్కొండ: స.హ చట్టం ద్వారా సమాచారం అందించని ముప్కాల్ గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కార్యదర్శికి మంచి బుద్ధిని ప్రసాదించాలని వారు సోమవారం గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు సంతోష్, భూమేశ్వర్, మాజిత్, రాము, పోశెట్టి పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సన్మానం

భీమ్‌గల్: క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి మానిక్యాల ఏలియా శ్రీనివాస్‌ను సోమవారం జీసస్ బ్లెస్సింగ్ చర్చ్, జీసస్ లవ్స్ చర్చ్, బెన్నిపాల్ చర్చ్, భీమ్‌గల్ మండల పాస్టర్ అసోసియేషన్ వారు సోమవారం మండలకేంద్రంలో సన్మానించారు. మండల పాస్టర్ అసోసియేషన్ ప్రతినిధులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కమ్మర్‌పల్లి: మండలంలోని హాసకొత్తూర్‌లో సోమవారం కాంగ్రెస్ గ్రామశాఖ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా రేవతి గంగాధర్, ఉపాధ్యక్షుడిగా మేకల క్రాంతి, ప్రధాన కార్యదర్శిగా గోపిడి రాజేశ్వర్, కార్యదర్శిగా ఎడ్ల శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బద్ద రవి, ఉపాధ్యక్షుడిగా ఆలకుంట శేఖర్, కార్యదర్శిగా చిటిమెల సృజన్ ఎన్నికయ్యారు. నాయకులు సుంకెట రవి, ఏలేటి గంగాధర్, ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

గాంధీజీ విగ్రహానికి వినతుల వెల్లువ



ఆర్మూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న ఎండీఎం కార్మికులు.. రుద్రూర్‌లో.. అంగన్‌వాడీ సిబ్బంది


కోటగిరిలో.. ఆశావర్కర్లు

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/కోటగిరి(రుద్రూర్)/బోధన్/వర్ని/బాల్కొండ/డొంకేశ్వర్: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా, అంగన్‌వాడీ, ఎండీఎం కార్మికులు మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఎండీఎం కార్మికులు వేర్వేరుగా చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. ఈసందర్భంగా నిరసనల్లో భాగంగా వారు గాంధీజీ జయంతి రోజున ఆయన విగ్రహాలకి వినతిపత్రాలను అందజేశారు. అంతకుముందు వారు ఆయా మండలాల్లో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు.


నవీపేటలో మధ్యాహ్న భోజన కార్మికులు..


మోస్రాలో ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది


ముప్కాల్ మండల కేంద్రంలో..

పసుపు బోర్డు ఏర్పాటుకు చట్టం చేయాలి

ఆర్మూర్: 53 రకాల సుగంధ ద్రవ్యాలతో కూడిన స్పైసిస్ బోర్డు నుంచి పసుపును వేరు చేయడానికి పార్లమెంట్‌లో చట్టం చేసి, కేంద్ర ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రైతు జేఏసీ నాయకులు ప్రభాకర్, దేగాం యాదగౌడ్ పేర్కొన్నారు. ఆర్మూర్‌లోని కుమార్ నారాయణ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన పసుపునకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు అనే హామీ నీటిమూట కావొద్దన్నారు. నాయకులు దేవరాం, లింగారెడ్డి, సురేష్, స్వామి యాదవ్, ముత్తన్న, గంగారాం, రాజన్న, బాబన్న, కిషన్, అశోక్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే..

మాక్లూర్: రానున్న ఎన్నికల్లో లబ్ధి కోసమే పీఎం మోదీ పసుపు బోర్డు ప్రకటించారని మాక్లూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు ఆరోపించారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకులకు పసుపు బోర్డు ఏర్పాటుపై చిత్తశుద్ధి ఉంటే పసుపు బోర్డు ఏర్పాటు చేసినట్టు తగు ఆధారం రైతల ముందుంచాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎనుగంటి గంగాధర్‌గౌడ్, రవికుమార్, జైల్‌సింగ్ పాల్గొన్నారు.

మండల కార్యవర్గం..

మాక్లూర్ కాంగ్రెస్ మండల కార్యవర్గాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, సీనియర్ నాయకుడు గంగాధర్‌గౌడ్ ఎన్నుకున్నారు. ముల్లంగి (బి) గ్రామానికి చెందిన రవి ప్రకాష్ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా గోళ్ల భూమయ్య, కోశాధికారిగా జైల్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్, సాయన్న నియమితులయ్యారు.

ముగిసిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు


విజేత జట్లకు బహుమతులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలోని ఆల్‌ఫోర్స్ నరేంద్ర హైస్కూల్‌లో కొనసాగుతున్న రాష్ట్రస్థాయి 42వ సబ్–జూనియర్ బాల్ బాడ్మింటర్ బాల బాలికల క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా బాల్ బాడ్మింటర్ సంఘం అధ్యక్షుడు మానస గణేశ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. అనంతరం బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జట్లు, బాలికల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన ఖమ్మం, నిజామాబాద్, మెదక్ జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, టీఎస్‌పీఈటీఏ జిల్లా కోశాధికారి రాజేందర్, రాజేశ్వర్, కృష్ణమూర్తి, సురేందర్, గట్టడి రాజేశ్, కౌన్సిలర్ బారాడ్ రమేశ్, ప్రసాద్, హనుమంతు, నాయకులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి ఖోఖో, కబడ్డీ టోర్నమెంట్

బాల్కొండ: మండల కేంద్రంలో 67వ స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి ఖోఖో, కబడ్డీ టోర్నమెంట్‌ను మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సంగీత్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాన్ని సోమవారం పరిశీలించారు. టోర్నమెంట్‌లో 11 జోన్ల నుంచి బాల, బాలికలు సుమారు 1100 మంది పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట మల్లేశ్‌గౌడ్, జైడి రాజుకుమార్, నాయకులు తదితరులు ఉన్నారు.

పల్లెపల్లెకు కాంగ్రెస్


ప్రజలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాసముందర్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లెపల్లెకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నేత సునీల్‌రెడ్డి కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత వాగ్దానాలు



వర్ని: మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సన్నద్ధమవుతుందని, ఎన్నికల్లో విజయం కోసం అమలు కానీ హామీలు గుప్పిస్తోందని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని సత్యనారాయణపురంలో సోమవారం రూ. 33కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం, భూమి పూజ చేశారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు అధికారంలోకి రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాయని వారి అసత్యపు, అమలుకు సాధ్యం కానీ హామీలను ప్రజలు నమ్మవద్దని, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషిచేసే బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. అలాగే పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. నాయకులు స్పీకర్‌కు నాగలిని బహుకరించారు. డీసీసీబీ అధ్యక్షుడు పోచారం భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి, జెడ్పీటీసీ హరిదాసు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గోపాల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.